క్లుప్తంగా

ఉరుసు ఉత్సవాలు విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న ముస్లిం మత పెద్దలు

హిందూపురం టౌన్: పెనుకొండలో వెలసిన సయ్యద్ బాబా ఫకృద్దీన్ 752 ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయాలని ముస్లిం పెద్దలు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గౌసియా మసీదు ఆవరణలో ఉరుసు మహోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో గౌసియా మసీదు నిర్వాహకులు ఫారూఖ్ సేట్, అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, అహలే సున్నతుల్ జమాత్ ఉపాధ్యక్షుడు ఇద్రిస్, కోశాధికారి షబ్బీర్, మౌలానాలు, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం చూపండి

అమరాపురం: మండల పరిధిలోని కాచికుంట బస్టాండులో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలని స్థానిక దళిత యువకులు మంగళవారం తహసీల్దార్ మారుతీప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజప్ప, శివకుమార్ తదితరులు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, స్థలం కేటాయిస్తే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

ఉచిత వైద్య సేవలు

పెనుకొండ: పట్టణంలోని ఆల్విన్ కాలనీలో భగవాన్ శ్రీసత్యసాయి భజన మందిరంలో పుట్టపర్తికి చెందిన వైద్యులు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు లివర్, క్యాన్సర్, గుండె జబ్బులతో పాటు ఇతర దీర్ఘకాలిక రోగాలకు వైద్య చికిత్సలు అందించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు అందించారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం పుట్టపర్తికి కొందరు రోగులను రెఫర్ చేసారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



పరిగి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

పరిగి: 'ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఏమార్చితే ఖాతాల్లోని డబ్బులు క్షణంలో ఖాళీ చేస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి' అని పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన పరిగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత నేరాలతో పాటు కొత్తగా నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సైబర్ నేరాలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండలంలోనే కాకుండా డివిజన్ వ్యాప్తంగా అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రంగడుయాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర్ల సంక్షేమానికి కృషి

పెనుకొండ: వడ్డెర్ల సంక్షేమానికి కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పావగడ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెంకటరవణప్ప పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుట్టూరులో సమీప బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏపీలో వడ్డెర్లు అధిక సంఖ్యలో ఉన్నా అభివృద్ధిలో వెనుకబడ్డారన్నారు. విద్యపై వడ్డెర్లు ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. వడ్డెర సంఘం నాయకులు కొల్లకుంట అంజినప్ప, మల్లెల జయరాం, దేవళ్ల మురళి, వీజీ పాళ్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బంక్‌కు నిప్పు.. రూ.లక్ష నష్టం



కాలిపోతున్న దుకాణం

రొళ్ల: మండల పరిధిలోని అలుపనపల్లిలో గంగిరెడ్డి అనే వ్యక్తికి చెందిన చిల్లర బంక్ (దుకాణానికి)కు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి నిప్పుపెట్టడంతో కాలి బూడిదైంది. బంక్‌లో క్యాన్‌లో నిల్వ ఉంచిన దాదాపు 80 లీటర్ల వరకూ డీజిల్, పెట్రోల్‌తో పాటు సరుకులు, సామాన్లు అగ్గికి ఆహుతయ్యాయి. రూ.లక్ష దాకా నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

ట్రూ షాక్



- హిందూపురం పట్టణంలో నివాసముంటున్న హేమలతారెడ్డి ఇంటి విద్యుత్ సర్వీస్ నంబర్ 731101050787. గత నెలలో 52 యూనిట్లకు రూ.231 చార్జీ రాగా ప్రస్తుతం 53 యూనిట్లకు రూ.336 బిల్లు వచ్చింది. అంటే వారు గత నెలతో పోలిస్తే ఒక్క యూనిట్ అదనంగా వాడారు. ట్రూ అప్ చార్జీలు కలపడంతో ఏకంగా రూ.105 బిల్లు ఎక్కువగా వచ్చింది.
- పట్టణానికి చెందిన మురళీ ప్రసాద్ ఇంటి విద్యుత్ సర్వీస్ నంబర్ 731101044566. వీరు గత నెలలో 113 యూనిట్లు వాడగా రూ.499 విద్యుత్ బిల్లు వచ్చింది. ప్రస్తుత నెల 108 యూనిట్లు మాత్రమే వాడారు. అయినా రూ.599 బిల్లు వచ్చింది. పెరిగిన బిల్లులు చూసిన వారు ఒక్కసారిగా షాక్‌కు గురవుతున్నారు.



పెరిగిన విద్యుత్ బిల్లులు

- పట్టణానికి చెందిన నాగమణి ఇంటి విద్యుత్ సర్వీసు నంబర్ 731101046387. వీరు గత రెండు నెలలుగా ఊర్లో లేరు. ఇంటికి తాళం వేసి బెంగళూరుకు వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారు. గత నెల వీరు ఎలాంటి కరెంటు వాడకపోవడంతో రూ.49 మాత్రమే బిల్లు వచ్చింది. కానీ ప్రస్తుత నెలలో కూడా కరెంటు వాడకపోయినా రూ.164 బిల్లు వచ్చింది.
  గత నెలతో పోలిస్తే రూ.115 అదనంగా వచ్చింది.

- వినియోగదారుల నెత్తిన ట్రూఅప్ చార్జీల పిడుగు
- పెరిగిన కరెంటు బిల్లులతో జనం విల విల
- అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని మోసం చేసిన కూటమి ప్రభుత్వం

హిందూపురం టౌన్: ట్రూప్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నడ్డి విరిచింది. డిసెంబర్ నెలలో వచ్చిన విద్యుత్ బిల్లులను చూసి జనం షాక్‌కు గురవుతున్నారు. బాబు వస్తే భవిష్యత్తు గ్యారెంటీ అనే నినాదం ఎక్కడికి పోయిందోగాని 'బాబు ఉంటే బాదుడు గ్యారంటీ' అని మరోసారి నిరూపించారని వాపోతున్నారు.

'పురం' డివిజన్ పరిధిలో 1.86 లక్షల కనెక్షన్లు

విద్యుత్ ట్రూ అప్ చార్జీలని, సర్దుబాటు చార్జీలతో పేరుతో కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై పెనుభారం మోపింది. విద్యుత్ బిల్లులపై అదనంగా వందల రూపాయలు మోపడంతో బిల్లులు చూసిన వినియోగదారులు హడలిపోతున్నారు. కరెంటు చార్జీలు పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హిందూపురం ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో మొత్తం 1.86 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్ల ద్వారా ప్రతి నెల రూ.15 కోట్ల దాకా బిల్లులు వస్తుంటాయి. అలాగే 5 వేల మంది దాకా కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సామాన్య, మద్దతు తరగతి కుటుంబంపై వందలాది రూపాయల అదనపు భారం మోపడం అందరూ పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల రేట్లు పెరగడం ఇబ్బందులు పడుతున్నామని తాజాగా విద్యుత్ బిల్లులతో తమపై మరింత భారం మోపడం ఏంటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.



హిందూపురం: విద్యుత్ ఏఈ కార్యాలయం

చార్జీలు ఉపసంహరించుకోవాలి



విద్యుత్ వినియోగదారులపై కూటమి ప్రభుత్వం మోపిన అదనపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి. వాడుకున్న కరెంటు కంటే అదనపు చార్జీలు ఎంతో భారంగా మారుతున్నాయి. గత నెల బిల్లుల కంటే ఈ నెల బిల్లులో అదనంగా వందపైనే వచ్చింది. యూనిట్లను తక్కువగానే ఉపయోగించినా బిల్లులు మాత్రం పెరిగాయి. కూటమి ప్రభుత్వం బిల్లుల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

– వినోద్, సీపీఐ నాయకుడు

బిల్లుపై రూ.200 ఎక్కువ వచ్చింది



పట్టణంలో ఆర్టీసీ కాలనీలో నివాసముంటున్నాం. మా ఇంటికి గత నెలతో పోలిస్తే ఈ నెలలో రూ.200 కరెంటు బిల్లు అదనంగా వచ్చింది. ఒక్కసారిగా వందల రూపాయల్లో విద్యుత్ బిల్లులు పెరగడం భారంగా మారుతోంది. ఇప్పటికే పెరిగిన బిల్లులు, నిత్యావసరాల ధరలతో నలిగిపోతున్నాం. తాజాగా ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడం దారుణం.

– మహబూబ్ దౌలా, వినియోగదారుడు

బెదిరింపులకు భయపడొద్దు



నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

సోమందేపల్లి: గ్రామాల్లో కూటమి నాయకుల బెదిరింపులకు భయపడవద్దని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం చల్లాపల్లి గ్రామంలో పంచాయతీ కమిటీలను ఎంపిక చేశారు. ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కూటమి సర్కార్ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ 175 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు గజేంద్ర, శ్రీనివాసులు, సర్పంచ్ సౌజన్య, వైస్ సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు సత్యనారాయణరెడ్డి, ఈశ్వర్, దాము, జితేంద్ర, గిడ్డారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఏర్పాటు

వైఎస్సార్‌సీపీ చల్లాపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా మూర్తి, బీసీ సెల్‌కు క్రిష్ణ, సంజీవప్ప, అంజి, ఎస్సీసెల్‌కు సోము, తిప్పన్న, ఎస్టీ సెల్‌కు సుబ్బయ్య, గోపి, నాగరాజు, మైనార్టీ సెల్‌కు ముజీబ్, బాబావలి, మహిళా విభాగానికి సంధ్య, రైతు విభాగానికి కరుణాకర్‌రెడ్డి, నాగభూషణం, ప్రభాకర్‌రెడ్డి, యువజన విభాగానికి వినోద్, కృష్ణ, బూత్ కన్వీనర్లుగా నరసింహులు, హరీష్, విద్యార్థి విభాగానికి మారుతి, వివేక్, సోషల్ మీడియాకు మహేష్, అనిల్‌లను ఎంపిక చేశారు.

తిమ్మారెడ్డికి ఘన నివాళి

మండలంలోని పందిపర్తికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మారెడ్డి (68) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ గ్రామానికి చేరుకొని తిమ్మారెడ్డి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

సోమందేపల్లి: మండలంలోని చల్లాపల్లిలో టీడీపీ నాయకుడు మారుతి మంగళవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

గుడిబండ: మండల పరిధిలోని కె నాగేపల్లి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న ఆరుగురిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజ కుళ్లాయప్ప తెలిపారు. వారి నుంచి రూ. 6,160 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

అమరాపురం: సాగునీటి సంఘం ఎన్నికలపై ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండలంలోని 14 చెరువులకు ఈనెల 14న సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. క్వాలిటీ కంట్రోలర్ డీఈఈ విజయ్ భాస్కర్, ఆసీఫ్ హుస్సేన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ. జె.మనునాయక్, ఇరిగేషన్ ఏఈ భార్గవ్ తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

లేపాక్షిలో అవగాహన ర్యాలీ

లేపాక్షి: మండలంలోని మానేపల్లిలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళల వస్త్రధారణ, ఒంటరి మహిళల స్వీయరక్షణ, తదితర విషయాలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, కార్యదర్శులు మల్లికార్జున, రవికుమార్, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో ప్రతిభ

మడకశిర: అనంతపురంలో ఇటీవల జరిగిన భగవద్గీత పోటీల్లో మడకశిర చిన్నారులు అత్యంత ప్రతిభను కనబరచారు. గీతా జయంతిని పురస్కరించుకుని టీటీడీ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విష్ణుప్రియ, లాహిరి అత్యంత ప్రతిభను కనబరచి మొదటి, ద్వితీయ బహుమతులు సాధించినట్లు టీచర్ గీతాలక్ష్మి తెలిపారు.

సమన్వయంతో పనిచేయండి

మడకశిరరూరల్: మండల పరిధిలోని కదిరేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విబేధాలు వీడి విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలని

సంక్షిప్త సమాచారం

ఎంఈఓ భాస్కర్ సూచించారు. ఆయన మంగళవారం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న సమస్యపై ఆరా తీశారు. విద్యార్థులకు సక్రమంగా విద్యను బోధించడం లేదని పలువురు తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. సమన్వయంతో పనిచేయాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

పకడ్బందీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు

మడకశిర: మండలంలోని భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లేడుగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు తమ శాఖ తరుపున పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ నరసింహరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకూ జరిగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ముగిసిన పింఛన్ల తనిఖీ

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామ సచివాలయం -1 పరిధిలోని ఆమిదాలగొంది, హెచ్‌ఆర్ పాళ్యం, టీడీపల్లి గ్రామాల్లో రెండో రోజు మంగళవారం పింఛన్ల తనిఖీ ముగిసింది. అమరాపురం ఎంపీడీఓ రామారావు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్‌కు అర్హత ఉందో లేదో తనిఖీ చేశారు. డీఆర్‌డీఏ పీడీ నరసయ్య కార్యక్రమాన్ని సమీక్షించారు.

విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్

చిలమత్తూరు: మండల కేంద్రం సమీపంలోని బైరేకుంట వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్‌బీఐ చిలమత్తూరుశాఖ సిబ్బంది ఆన్ జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ వద్ద విద్యార్థులకు బ్యాంక్ ఉద్యోగాలు, స్కీంలు, బ్యాంకు కార్యకలాపాలపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ భీముడునాయక్ మాట్లాడుతూ డీఐఈఓ ఆదేశాల మేరకు ఓజేజీ మెంబరు ప్రభాకర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

హిందూపురం అర్బన్: మానవ హక్కులను పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఐకాన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని, అందరూ హక్కులను గౌరవించాలని అన్నారు.

మానవ హక్కులను పరిరక్షించాలి

పెనుకొండ: ప్రతి ఒక్కరూ మానవ హక్కులను పరిరక్షించడానికి కృషి చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు బి. శ్రీనివాసులు, నంజుండ, కళ్యాణి, సంపత్‌కుమార్, కన్నా, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి

డిగ్రీ కాలేజీలో...

మానవ హక్కుల ఉల్లంఘన అంతర్జాతీయ నేరమేనని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొన్నారు. పట్టణంలోని కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మానవ హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

రొద్దం: వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలిపి గ్రామ పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో ఏఓ నివేదిత, రైతు సేవా కేంద్రం ఇందుమతి, రైతులు పాల్గొన్నారు.



కలిపిలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

అ'పూర్వ' సమ్మేళనం



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుడిబండ: మండల పరిధిలోని మోరబాగల్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం ఎంతో సందడిగా సాగింది. ఒకరి కష్టసుఖాలు ఒకరు తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరవేసుకొని మురిసిపోయారు. నాటి ఉపాధ్యాయులు రేవన్న, మహాదేవ్‌చార్, రాజ్‌గోపాల్, సునందమ్మలను ఘనంగా సన్మానించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మడకశిరరూరల్: మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామ సచివాలయంలో మంగళవారం తహసీల్దార్ కరుణాకర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. సమస్యలపై రైతులు అర్జీలను అధికారులకు సమర్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

లేపాక్షి: మండలంలోని శిరివరం గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 11 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు 4, కుల ధ్రువీకరణ పత్రాలకు 3, జనన సర్టిఫికెట్లకు రెండు, ఫ్యామిలీ మెంబర్లు, రస్తా కోసం ఒక్కొక్క దరఖాస్తు అందాయన్నారు.

అగళి: మండల పరిధిలోని నరసబుందిలో జరిగిన గ్రామసభకు 5 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు. నరసబుంది గ్రామంలో జరిగిన గ్రామసభలో భూ సమస్యకు సంబంధించి అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్ఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



అగళి: అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ సుబ్బారావు

అమరాపురం: మండల పరిధిలోని వలస గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో 70 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ మారుతీప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామరావు, వీఆర్వోలు, సర్పంచు నాగవేణి రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌ల నియామకం

హిందూపురం అర్బన్: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక పట్టణంలోని పలు వార్డులకు వార్డు ఇన్‌చార్జ్‌లను నియమించారు. 1వ వార్డుకు వివేకానందరెడ్డి, పృథ్వీరాజ్, సాంబశివ, 5వ వార్డుకు ఆసీఫ్‌ఖాన్, 7వ వార్డుకు ఎం. అయూబ్‌బేగ్, 9వ వార్డుకు వివి.జయచంద్ర, నాగరాజు, 11వ వార్డుకు డిష్ చంద్ర, 12వ వార్డుకు సహీరాబాను, 13వ వార్డుకు సి. శబరీష్ రెడ్డి, కురుబ శ్రీకాంత్, 16వ వార్డుకు ఎస్ఎం. ఫరూక్ లను నియమించారు. అలాగే 18వ వార్డుకు మనోజ్ (మింటూ), 19వ వార్డుకు జి.తిమ్మారెడ్డి, 21వ వార్డుకు న్యాతరెడ్డి, 22వ వార్డుకు టి.హరీష్‌ఖాన్, 23వ వార్డుకు షేక్‌షబ్బీర్, 25వ వార్డుకు దాదు, 27వ వార్డుకు నవీన్, నరసింహులు, 32వ వార్డుకు హుమయూన్, 34వ వార్డుకు నౌషద్, 36వ వార్డుకు రామకృష్ణారెడ్డిలను నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని దీపిక సూచించారు.

రైతు సమస్యలపై ర్యాలీని విజయవంతం చేయండి

మడకశిర: పుట్టపర్తిలో ఈనెల 13న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోవడం లేదని చెప్పారు. కూటమి ప్రభుత్వ కళ్లు తెరపించడానికి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆ రోజు ఉదయం 9.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీపీగా రామాంజినమ్మ



రొద్దం: ఇటీవల ఎంపీపీ చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీగా ఉన్న రెడ్డిపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ కురుబ రామాంజినమ్మను ఎంపీపీగా కొనసాగించడానికి ఉత్తర్వులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామ్‌కుమార్ తెలిపారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు గాయత్రి ఎంపిక



మడకశిరరూరల్: మండల పరిధిలోని రేకుంటకుంట ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్ గాయత్రి జిల్లాస్థాయిలో నిర్వహించిన వర్చువల్ కౌశల్ పరీక్షలో అర్హత సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు విజయభార్గవి, ఉపాధ్యాయులు అభినందించారు.

సూపర్ కె షాపులో చోరీ

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని కెనరా బ్యాంకు సమీపంలో ఉన్న సూపర్ కె షాపులో దొంగలు పడ్డారు. మంగళవారం తెల్లవారుజామున షట్టర్లు పగలు గొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు రూ.2 వేల నగదు సరుకులు ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల్లో ఇద్దరు వ్యక్తులు వచ్చినట్లు షాప్ నిర్వాహకుడు దినేష్ గుర్తించారు. అయితే దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వ్యక్తికి గాయాలు

పావగడ: పట్టణ పరిధిలోని ఎంఏజీ సర్కిల్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రొద్దం మండలం దొడగట్టకు చెందిన రామచంద్ర గాయపడినట్లు ఎస్ఐ గురునాథ్ తెలిపారు. రామచంద్ర స్వగ్రామం నుంచి పావగడకు ద్విచక్ర వాహనం వస్తున్నారు. పావగడ నుంచి తుమకూరు వైపునకు ఓ కారు వెళ్తోంది. ఘటనాస్థలంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రామచంద్రకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సాగుపత్రాలు అందించాలి

పావగడ: తాలూకా వ్యాప్తంగా దశాబ్దాలుగా శివాసాగు భూముల్లో పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్న పేద రైతులకు సాగు పత్రాలు అందించి వారిని ఆదుకోవాలని స్థానిక రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగానే స్థానిక తాలూకా కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రాజ్య రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు బ్యాడనూరు శివ, పదాధికారులు నరసణ్ణ, పూజారి చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ వరదరాజుకు వినతి పత్రం అందించారు.